దేశభక్తి గేయం

## ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి

పల్లవి : రేనాటి సూర్యుడా ! వీర నరసింహుడా !
ప్రథమ భారత స్వాతంత్ర్య సమరపు
తొలి అంకురానివి నీవురా ! అంకుశానికి నీవురా !

1వ చరణం : తెల్ల దొరల నీతిలేని నిరంకుశపు దమనకాండకు
సలసలమని మరిగిన నీ నెత్తుటి ఎర్రెర్రని కాకలు
తళతళమని మెరిసిన నీ కరవాలపు మెరుపులు
తరతరాల నరనరాల స్ఫూర్తి నింపు కాంతులు //రేనాటి//

2 వ చరణం : వీర తిలకం దిద్దినావు వీర ఖడ్గము పట్టినావు
విప్లవాల బాటలోనా మొదటి అడుగే వేసినావు
తెల్ల దొరల గుండెలోనా పేలినట్టి మందుగుండువు నీవురా !
తెల్లదొరల పీచమణచిన గండ్ర గొడ్డలి నీవురా ! //రేనాటి//

3 వ చరణం : బానిసత్వపు బ్రతుకు కన్న వురికొయ్యే మిన్నయన్న
నీ గర్జన మిన్నంటెను నలుదిక్కులు మార్మోగెను
తలను తెంచిన తలను వంచని యోధుడా !
మా సీమ పాలెగాడ ! ఉగ్ర నరసింహుడా ! //రేనాటి//

4 వ చరణం : చల్లారని పౌరుషాగ్ని ఎగరేసిన కేతనమై

పరదాస్యపు చీకటిలో ధిక్కారపు దీపికయై

ఏండ్లకేండ్లుగ వురికొయ్యకు వ్రేలాడిన నీ శిరస్సు

రగిలించెను ప్రతి గుండెలో విప్లవాగ్ని తేజస్సు //రేనాటి //

5 వ చరణం : మాతృభూమి దాస్యముక్తికి ప్రాణమొడ్డిన ధీరుడా !

మరల మరల జన్మకోరిన వీర విక్రమ పుత్రుడా !

వందనాలు వందనాలు నీ అడుగుల జాడలకు

జోహారులు జోహారులు నీ వీర విజయ గాధలకు //రేనాటి//


రచన

శ్రీమతి తాటిచర్ల విజయ దుర్గ

9491526994

కోవెలకుంట్ల

కర్నూల్ జిల్లా

ఆంధ్ర ప్రదేశ్